క్లుప్తంగా

యోగాలో విద్యార్థులకు పతకాలు



పతకాలు సాధించిన విద్యార్థులు

చౌటుప్పల్ : పట్టణంలోని రోస్‌బడ్స్ స్కూల్ విద్యార్థులు యోగా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఆదియోగా పరమేశ్వర యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పోటీల్లో వారు పాల్గొని 3బంగారు, 2వెండి, 9కాంస్య పతకాలు సాధించారు. విద్యార్థులను కరస్పాండెంట్ జానిబేగం, డైరెక్టర్ నసీర్‌బాబా అభినందించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ వీరాభాయి తదితరులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను గురువారం తహసీల్దార్ వీరాభాయి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 41,801 ఓటర్లు ఉన్నారని, వారికి 50 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆమె వెంట ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, హెచ్‌ఎం రాజారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

బేడ బుడిగ జంగాల జిల్లా అధ్యక్షుడిగా వస్తాద్



వస్తాద్

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామ మాజీ సర్పంచ్ కడమంచి వస్తాద్ బేడ బుడిగ జంగాల హక్కుల దండు జిల్లా అధ్యక్షుడిగా మూడోసారి నియమితులయ్యారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన సంఘం సమావేశంలో వస్తాద్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చింతల రాజలింగం ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా మూడోసారి పత్తి నాగరాజును నియమించినట్లు తెలిపారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



మత్స్యకారులకు చేపపిల్లలు అందజేస్తున్న ఎంపీపీ పైళ్ల ఇందిర

మోటకొండూర్ : తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేసి వారి కుటుంబాల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుందని ఎంపీపీ పైళ్ల ఇందిర అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఉచిత చేపపిల్లల పంపిణీలో భాగంగా మండల కేంద్రంలోని ఊర చెరువులో చేపపిల్లలను వదిలి మాట్లాడారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రవినాయక్, సయ్యద్, నరేష్, ఝాన్సీ, శ్రీనివాస్, స్వప్నస్కైలాబ్‌రెడ్డి, శ్రీనివాస్, రాజు, ఉప్పలయ్య, తదితరులు ఉన్నారు.

సభను జయప్రదం చేయాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : హైదరాబాద్‌లో ఈనెల 8న నిర్వహించనున్న ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని ముదిరాజ్ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పిట్టల అశోక్ అన్నారు. గురువారం పట్టణంలో సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జనాభా దామాషా పద్ధతిలో ముదిరాజ్‌లకు చట్టసభలో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జింకల బస్వయ్య, గుండ్ల భాస్కర్, చింతల రామచంద్రం, వనం అశోక్, పానమోని సహదేవ్, చెక్క రమేశ్, వనం శ్రీనివాస్, దర్శన్, రామదాస్, యాదగిరి, బాత్క భిక్షపతి పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ ఎప్పుడో!

- రెండు నెలల క్రితమే దరఖాస్తుల స్వీకరణ
- నేటికీ రాష్ట్ర మైనార్టీ శాఖకు పంపని అధికారులు
- ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ పూర్తి
- ఎన్నికల కోడ్ వస్తే బ్రేక్ పడే అవకాశం



మైనార్టీ వెల్ఫేర్ శాఖ కార్యాలయం

భువనగిరిటౌన్ : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగ మైనార్టీ మహిళలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ఉచితంగా కుట్టు మిషన్లు అందించేందుకు ఆగస్టు నెలలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ‘కేసీఆర్ కా తోఫా ఖవాతీన్ కే లియే భరోసా’ అనే పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంలో భాగంగా నిరుద్యోగ మైనారిటీ మహిళలు ఉచిత కుట్టు మిషన్లను దరకాస్తు చేసుకున్నారు. కానీ ఇప్పటికీ అధికారులు లబ్ధిదారుల పేర్లను మైనార్టీ శాఖకు పంపకపోవడంతో అవి నిరుపేద మహిళలకు అందని ద్రాక్షగా మారాయి. అధికారుల జాప్యంతో పంపిణీ ప్రక్రియ మరింత అలస్యమయ్యే అవకాశం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో కుట్టు మిషన్లు పంపిణీ పూర్తి చేశారు కాని జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం పథకం అందకుండా పోతుంది. తుది జాబితా గత నెలలో పూర్తైనా తెలంగాణ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ శాఖకు ఇప్పటి వరకు జిల్లా నుంచి పేర్లు జాబితా పోకపోవడంతో ఇప్పటి వరకు కుట్టు మిషన్లు జిల్లాకు రాలేదు. రెండు, మూడు రోజులలో పేర్లు జాబితా రాష్ట్ర మైనార్టీ శాఖకు పంపిస్తామని అధికారులు చెబుతున్నా పంపిణీ 10రోజుల తరువాత కుట్టు మిషన్లు వచ్చే అవకాశం ఉంది. అప్పటి వరకు ఎన్నికల కోడ్ రాకపోతే లబ్ధిదారులకు చేరే అవకాశం ఉంది.

అధికారుల నిర్లక్ష్యం.. నిరుపేదలకు శాపం

కుట్టు మిషన్లు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అధికారుల నిర్లక్ష్యంతో నిరుపేదలకు శాపంగా మారింది. ఎన్నో సంవత్సరాల నుంచి వేచి చూస్తున్న మైనార్టీలు జిల్లా నలుమూలల నుంచి దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేకుండా పోయింది.

జిల్లాకు 365కుట్టు మిషన్లు

‘కేసీఆర్ కా తోఫా.. ఖవాతీన్ కే లియే భరోసా’ పథకం కింద జిల్లాకు 365కుట్టు మిషన్లు ప్రభుత్వం కేటాయించింది. ఇందులో ఆలేరు నియోజకవర్గానికి 100, భువనగిరి నియోజకవర్గానికి 200, మోత్కూర్‌కు 30, చౌటుప్పల్‌కు 35 మిషన్లు పంపిణీ చేయనున్నారు. అలాగే 30కుట్టు మిషన్లను క్రిస్టియన్ మైనార్టీల కోసం రిజర్వు చేశారు.

కుట్టుమిషన్లు వెంటనే పంపిణీ చేయాలి



అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన కుట్టు మిషన్లు పంపిణీ వెంటనే చేపట్టాలి. నిరుపేద ముస్లింల బలోపేతానికి ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెడితే అధికారులు నిర్లక్ష్యంతో అందకుండా ఉండడం బాధాకరం. ఆయా జిల్లాలో పంపిణీ పూర్తి చేశారు, కాని మన జిల్లాకు ఇప్పటి వరకు పంపిణీకి చర్యలు చేపట్టడం లేదు. వెంటనే పంపిణీ పూర్తి చేయాలి, లేని పక్షంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తాం.

– షేక్ మజహర్ పాషా, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్

కేసీఆర్ పాలనలో పేదలకు భరోసా

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



కొమ్మాయిగూడెం గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలన పేదల బతుకులకు భరోసా ఇచ్చిందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం మండలంలోని కొమ్మాయిగూడెం, సిర్పెములలో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ భవనాలను ఆయన ప్రారంభించారు. అనంతరం నిధానపల్లి–లక్ష్మాపురం, ఉత్తటూరు–వనిపాకల రోడ్ల మరమ్మతు పనులు, ఇస్కిళ్ల–ఉత్తటూరు బీటీరోడ్డు నిర్మాణ పనులు, లక్ష్మాపురం పీహెచ్‌సీ సబ్‌సెంటర్, ఇంద్రపాలనగరంలో సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం బతుకమ్మ చీరలు, క్రీడా పరికరాలను పంపిణీ చేసి మాట్లాడారు. పల్లెలను పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. కేసీఆర్ వరంగల్ సభ ద్వారా తెలంగాణ సమాజానికి శుభవార్త అందించబోతున్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రశాంతత, అభివృద్ధిని కోరుకునే ప్రజల ఆశీస్సులతో మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచ్‌లు జెల్లెల లక్ష్మమ్మ, ముత్యాల సుజాత, కాటెపల్లి సిద్ధమ్మ, గుత్తా నర్సింహారెడ్డి, ఉప్పు ప్రకాష్, బందెల యాదయ్య, కోళ్ల స్వామి, ఎంపీటీసీలు గోగు పద్మ, వేమవరపు సుధీర్‌బాబు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, పీఏసీఎస్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నంద్యాల భిక్షంరెడ్డి, బొక్క మాధవరెడ్డి, గుర్జాల రాంరెడ్డి, ఉపసర్పంచ్‌లు, ఎంపీడీఓ జి.జలేందర్‌రెడ్డి, సీడీపీఓ ఎస్.శైలజ, మండల ప్రత్యేక అధికారి అన్నపూర్ణ, ఎంపీఓ అంజిరెడ్డి ఏఈ బి.గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

మోత్కూరు : మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పర్యటించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పి.రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని దత్తప్పగూడెంలో రూ.10లక్షలతో నిర్మించిన పశు ఉపవైద్యశాల భవనాన్ని, ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించినున్నట్లు ఆయన తెలిపారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



భువనగిరి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి రూరల్ : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అలాగే 18సంవత్సరాలు నిండిన వారికి తన సొంత నిధులతో ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు 150 మంది ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సామల వెంకటేష్, నాయకులు బలుగురు మధుసూదన్‌రెడ్డి, జక్క రాఘవేందర్‌రెడ్డి, జనగాం పాండు, కడమంచి ప్రభాకర్, ర్యాకల శ్రీనివాస్, కంచి మల్లయ్య, మల్లికార్జున్, మురళి పాల్గొన్నారు.

గృహలక్ష్మి ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ..

భువనగిరి : పట్టణంలోని 35 వార్డులకు సంబంధించి గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు మంజూరైన ఇళ్ల పత్రాలను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కోల్పుల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల, మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల అరెస్టు

గృహలక్ష్మి పథకం అనర్హులకు మంజూరు చేశారని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో కౌన్సిలర్ రత్నపురం బలరాం, నల్లమాస వెంకటేశ్వర్లు, జనగాం నర్సింహాచారి ఉన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ



భువనగిరిటౌన్ : చీరల పంపిణీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, మహిళలు, నాయకులు



మోత్కూరు : బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సావిత్రి



సంస్థాన్ నారాయణపురం : బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ గుత్త ఉమాదేవి

యాదగిరిగుట్ట : సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు, పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీలోని ప్రతీ వార్డులో బతుకమ్మ చీరల పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ అంజనేయులు తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పంగరెక్కల స్వామి, జిట్టా వేణుగోపాల్‌రెడ్డి, భగత్, వెంకటనర్సింగ్, ఉన్నారు.

చౌటుప్పల్ : పట్టణంలోని 10వ వార్డులో స్థానిక కౌన్సిలర్ బొడిగె అరుణబాలకృష్ణ ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, 9వ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందుఅరుణ్‌కుమార్, స్థానికులు, తదితరులు ఉన్నారు.

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. పట్టణంలోని 6వ వార్డులో సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ సావిత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేష్, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, కౌన్సిలర్లు వనం స్వామి, కుమారస్వామి, బి.కళ్యాణ్‌చక్రవర్తి, మార్కెట్ మాజీ చైర్మన్ టి.మేఘారెడ్డి, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలో ఆయా గ్రామాల్లో బతుకమ్మ చీరలు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బండారు యాదగిరి, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంతో పాటు మండలంలోని కోటమర్తి గోవిందాపురం, చౌల్లరామారం, చిర్రగూడూరు గ్రామాల్లో గురువారం ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

మోటకొండూర్ : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గురువారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిర, ఎంపీడీఓ వీరస్వామి, సర్పంచ్‌లు పాండు, విజయ, ఎట్టమ్మ, మున్ని, సత్తమ్మ, స్వప్న, అమరేందర్‌రెడ్డి, మాధవి, బాయమ్మ తదితరులు ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని కడపగండితండా, కంకణాలగూడెం, తదితర గ్రామాల్లో గురువారం ఎంపీపీ గుత్త ఉమాదేవి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సాల, శైలజ తదితరులున్నారు.

మహిళలకు బీఆర్‌ఎస్ పెద్దపీట

తుర్కపల్లి : మహిళలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ప్రోత్సహిస్తుందని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని ధర్మారం, చోక్లతండా, పెద్దతండా, ముల్కలపల్లి గ్రామాల్లో ఆమె బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ బీకునాయక్, సర్పంచ్ మంగ్తనాయక్, ఇమ్మడి మల్లప్ప, సరితరామోజీనాయక్, వంకరి లావణ్య, బానోత్ బాబునాయక్, ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం యాదగిరి, కార్యదర్శులు ఉన్నారు.

సబ్బండ వర్గాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



బీసీ బంధు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : సబ్బండ వర్గాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం తిరుమలగిరిలోని ఆయన నివాసంలో మోత్కూరు మండలానికి చెందిన 11మంది లబ్ధిదారులకు మంజూరైన బీసీ బంధు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతూ ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మార్కెట్ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బి.కళ్యాణ్‌చక్రవర్తి, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఎం.యాదయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి



కాంగ్రెస్ నాయకులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట : అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ పాలననే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్‌కు చెందిన యాదవ సంఘం అధ్యక్షుడు మాద బాలనర్సింహ యాదవ్, ఎడ్ల మహేందర్‌రెడ్డి, మాజీ పాల సంఘం చైర్మన్ చిన్నగారి భూపాల్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బూర్గు చిన్న ఉపేందర్‌రెడ్డిలతో పాటు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీలోకి ఆహ్వానించి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అంటూ ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బొందపెట్టాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడ్ల అమరేందర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, జిల్లా నాయకులు కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ కరుణాకర్, సర్పంచ్ మహేందర్, గ్రామశాఖ అధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షులు భరత్‌గౌడ్, యూత్ అధ్యక్షులు ప్రసాద్‌గౌడ్, గుజ్జుక మహేష్ తదితరులున్నారు.

తరగతులను జయప్రదం చేయాలి

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో ఈనెల 11,12తేదీల్లో ఆత్మకూరు(ఎం), మోత్కూరు, గుండాల, అడ్డగూడూరు మండలాల స్థాయి సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. గురువారం మండల కేంద్రంలో శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో రచ్చ గోవర్ధన్, రాచమల్ల సత్తయ్య, నోముల నర్సిరెడ్డి, తుమ్మల సత్యనారాయణ, తోటకూరి నర్సయ్య ఉన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

రాజకీయాలతో సంబంధం లేకుండా సేవ చేస్తా



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య

మోటకొండూర్ : రాజకీయాలతో సంబంధం లేకుండా నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లను పంపిణీ చేసి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో అధికారం వచ్చేలా ప్రజలు నాయకులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు యెల్లంల సంజీవరెడ్డి, అనంతుల నవీన్‌రెడ్డి, భాస్కరుణి రఘునాథరాజు, గడ్డం వెంకటేష్‌గౌడ్, రేగు చంద్రశేఖర్, బుగ్గ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

భువనగిరిటౌన్ : ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఆశావర్కర్లు స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆశావర్కర్స్ అండ్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటమ్మ, లలిత మాట్లాడారు. ఆశావర్కర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. ఆశావర్కర్లను వెట్టిచాకిరి చేయించుకోవడం న్యాయం కాదని రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం కలెక్టరేట్‌లోని దూసుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకుని ఆశావర్కర్లను, సీఐటీయూ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ నరసింహులు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, జ్యోతి, పళ్లెం శోభ, సుదగాని సావిత్రి, తంగేడి పల్లి అండాలు, వంద మంజుల, మహేశ్వరి, హేమలత, ఐలయ్య తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

భువనగిరి : గ్రూప్–1ప్రిలిమ్స్ పరీక్ష రద్దుకు కారణమైన తెలంగాణ ప్రభుత్వ విధానం పట్ల గురువారం పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మకు శవయాత్రను నిర్వహించి అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల విభాగ్ కన్వీనర్ బండ్ భరత్ మాట్లాడారు. ప్రస్తుతం గ్రూప్–1 ప్రిలిమ్స్ నిర్వహణలో ప్రభుత్వ లోపం వల్ల రద్దు చేయాల్సిన పరిస్థితి వచ్చిదన్నారు. టీఎస్‌పీఎస్‌సీని రద్దు చేసి చైర్మన్, సెక్రటరీ, సీఎం నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పు సాయికిరణ్, ర్యాకల గణేష్, భాను, విద్యార్థులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

భూదాన్‌పోచంపల్లి : అర్హులైన వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామసభలు నిర్వహించి అందజేయాలని కోరుతూ గురువారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ వీరాబాయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాడిపల్లి పరమేశ్వర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మాచర్ల ఇస్తారి, మండల అధ్యక్షుడు మీసాల సైదులు, జిల్లా కార్యవర్గ సభ్యుడు తొప్పెట అంజనేయులు తదితరులు ఉన్నారు.

అర్హులకు ‘గృహలక్షి’ అందించాలని ఆందోళన

రాజాపేట : మండలంలోని కుర్రారం గ్రామంలో అర్హులకే గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని కోరుతూ గురువారం గ్రామస్తులు గ్రామపంచాయతీ ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు.

అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు

ఆత్మకూరు(ఎం) : తెలంగాణలో అర్హులైన పేద వారికే సంక్షేమ పథకాలు చెందుతాయని సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పల్లెర్లలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో బీసీ బంధుకు 150దరఖాస్తులు రాగా అందులో మొదటి విడతలో ముగ్గురు ఎంపికైనట్లు తెలిపారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ నరేందర్ రెడ్డి, మేడి శ్రీను, నరందర్‌రెడ్డి, దండు ప్రసన్న, బాలకృష్ణ ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా వెంకన్న

మోత్కూరు : పట్టణ కేంద్రానికి చెందిన కారుపోతుల వెంకన్నను యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

పట్టణ మహిళా అధ్యక్షురాలిగా శ్రీలత

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా కాలేరు శ్రీలతను నియమిస్తూ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

మతిస్థిమితం లేని వ్యక్తిని ఆశ్రమానికి అప్పగింత

యాదగిరిగుట్ట రూరల్ : పట్టణంలో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న ఓవ్యక్తిని మండలంలోని వంగపల్లి అమ్మఒడి అనాథ ఆశ్రమంలో అప్పగించినట్లు ట్రాఫిక్ కానిస్టేబుల్ భిక్షం గురువారం తెలిపారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్

చౌటుప్పల్ : మున్సిపాలిటీలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన బండమీది వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి గురువారం నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్, మండల అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, మండల యూత్ అధ్యక్షుడు మాదగోని శేఖర్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా వెంకటేష్

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన వనగంటి వెంకటేష్‌ను యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు గురువారం జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ నియామక పత్రం అందజేశారు.

కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీరాములు

బొమ్మలరామారం : మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాడోత్ శ్రీరాములు నాయక్ నియామకమయ్యారు. ఈ మేరకు ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య గురువారం నియామకపత్రం అందజేసి అభినందించారు.

యాదవ మహాసభ అధ్యక్షుడిగా మల్లేష్

వలిగొండ : మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. కమిటీ మండల అధ్యక్షుడిగా నోముల మల్లేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా చిల్లర స్వామి యాదవ్, ఉపాధ్యక్షుడిగా ఆవుల నర్సింహను ఎన్నుకుని నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చుక్కల సత్యం యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు డేగల పాండు, ఆవుల స్వామి, రామాహరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఎన్నిక

వలిగొండ : మండల కేంద్రంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ దేవి శరన్నరాత్రోత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బచ్చు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా మైసోల్ల రామనర్సు, ఉపాధ్యక్షుడిగా శిష్టి సతీష్, కుంభం వెంకట రమణారెడ్డి, మైసోల్ల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా గోగికార్ శ్యామ్‌లాల్, రేగూరి అమరేందర్, కార్యదర్శులుగా తోట శేఖర్, బార్ల మల్లేశం, మత్స్యగిరి, కోశాధికారిగా దోగిపర్తి సంతోష్ ను ఎన్నుకున్నారు.

పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక

తుర్కపల్లి : మండలంలోని వాసాలమర్రి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు పోలీస్ శాఖ ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించారు. గ్రామానికి చెందిన బెజ్జనమైన సాయికుమార్, గోనె సందీప్, చిన్నరాజు నర్సింహులుకు ఉద్యోగాలు వచ్చాయి. దీంతో వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

భూదాన్‌పోచంపల్లి మండలంలో ఐదుగురికి..

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరులో ఐతరాజు నరేశ్, చిందం ప్రసాద్, పాంకుంట్ల మహేశ్, ఇంద్రియాల గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి మహేశ్, పెద్దిరెడ్డి స్వాతి ఉద్యోగాలు సాధించారు.

అడ్డగూడూరు మండలంలో 20మంది..

అడ్డగూడూరు : తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాల్లో మండలంలో 20మంది యువకులు ఉద్యోగాలు సాధించారు. అడ్డగూడూరులో ఇద్దరు, కోటమర్తిలో నలుగురు, డి.రేపాకలో నలుగురు, కంచనపల్లిలో నలుగురు, బొడ్డుగూడెం ఒక్కరు, అంజీపేటలో ఒక్కరు, వేల్దేవిలో ఒక్కరు, లక్ష్మీదేవికాల్వలో నలుగురు యువకులు ఉద్యోగాలు సాధించారు. లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు నల్లమాద వీరయ్య, నల్లమాద సంతు ఎంపికయ్యారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ కళాశాలకు చెందిన ఐదుగురు పూర్వ విద్యార్థులు కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికయ్యారు.

సంస్థాన్ నారాయణపురంలో 22మంది..

సంస్థాన్ నారాయణపురం : ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువతి, యువకులు 22మంది ఉద్యోగాలు సాధించారు.

రాజాపేట మండలంలో 13మంది

రాజాపేట : మండలంలోని పలు గ్రామాలకు చెందిన 13మంది యువకులు బుధవారం ప్రకటించిన ఫలితాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు.

మోత్కూరు మండలంలో 15మంది..

మోత్కూరు: మండలంలోని దత్తప్పగూడెం నుంచి ఏడుగురు, దాచారం నుంచి ఆరుగురు, ముశిపట్ల నుంచి ఇద్దరు ఎంపికయ్యారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని వంగపల్లి గ్రామంలో కానిస్టేబుల్ ఉద్యోగానికి అర్హత సాధించిన యువకులను గురువారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఓగ్గు నరేష్, పూదరి సిద్దులు, జోగు సిద్దులు, గుర్రం ప్రశాంత్, గంధమల్ల తేజ ఉద్యోగం సాధించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రేపాక స్వామి, ఎంపీటీసీ రేపాక మౌనిక, అజ్జు, అచ్చిన కృష్ణస్వామి, రాజు, సిద్దులు ఉన్నారు.